# కుక్క బతుకు

## దేవినేని ఉష

శ్రావణ మంగళవారం చల్లని సాయంకాలం గుమ్మంలో నిల్చబడి ఎదిరింటివేపు చూస్తోంది తులసి

ఎదురింట్లోకి కాలేజీ స్టూడెంట్ ఒకతను కొత్తగా దిగాడు తులసిని గమనించిన వెంటనే అతను బైటకువచ్చాడు తులసి చిలిపిగా కన్నుకొట్టింది దాంతో అతనికి గ్రీన్ సిగ్నల్ లభించింది రాత్రికి రమ్మన్నట్టుగా సైగజేసి లోపలకు వెళ్ళిపోయింది తులసి

★ ★ ★

ఛా చీ అంటూ తలుపు తోసుకుని లోపలకువచ్చి అన్నం తినేస్తున్న కుక్కను అదిలించింది నీలిమ

అన్నం పాత్రలో తినగా మిగిలిన గడ్డను పట్టుకుని బైటకు పరిగెత్తింది కుక్క

పాడు కుక్క అన్నం అంతా తినిపోయింది నీలిమ కళ్ళలో నీళ్ళుతిరిగాయి టైమ్ మిట్టమధ్యాహ్నం పన్నెండు దాటిపోయింది ఆఫీస్‌కు వెళ్ళిన భర్త బడికి వెళ్ళిన పిల్లలు వచ్చే టైమ్అయింది ఇప్పుడు మళ్ళా అన్నం వండాలి అసలే అంతా ఆకలితో వస్తారు ఉసూరుమంటూ బియ్యం కొలిచి బొగ్గుల కుంపటి రాజేసి ఎసరుపెట్టి పొయ్యి విసురుతూ కుక్కను మనసులోనే శాపనార్థాలు పెట్టసాగింది నీలిమ

★ ★ ★

ఎదురింటి స్టూడెంట్ అటూ, ఇటూ రోడ్డును పరికించాడు ఎవరూ లేరు తొమ్మిదీ దాటి పోవటంతో వీధిలో మనుష్య సంచారం బాగా తగ్గిపోయింది వీధిలైట్లు మాత్రం వెలుగుతున్నాయి గబాలున తులసి గది తలుపు తోసుకుని లోపలకు దూరాడు

తులసి కూడా అందుకే ఎదురు చూస్తోంది అతన్ని చూడగానే లేచింది తలుపు గడపెట్టేసింది

డబ్బు తెచ్చావా? చలాకీగా అతని జేబులో చేయిపెట్టింది అందులో వున్న నోట్లు తీసింది చాలా తక్కువ వున్నాయి మొహం చిట్లించింది తరువాత దొరికినదానితో మేలనుకుంది సూట్‌కేసులో ఆ సొమ్ము జాగ్రత్త చేస్తూ అతన్ని చూపులతోనే రెచ్చగొడుతూ నవ్వింది

★ ★ ★

నీలూ! ఎక్కడ చచ్చావు? నీలిమ భర్త భాస్కర్ పెద్దగా అరిచాడు

వాకిట్లో రేగుపళ్ళు బేరంచేస్తున్న నీలిమ పరిగెత్తుకుంటూ వంటగదిలోకి వచ్చింది

ఆరోజు ఆదివారం అని భర్త తెచ్చిన కోడిమాంసం ఘుమ ఘుమలాడేట్టు వండి అక్కడ పెట్టింది అది కాస్తా మాయదారి కుక్క ఫలహారం చేసింది

ఛీ వెధవబ్రతుకు జన్మానికో శివరాత్రి అని తెచ్చిన కూర తినే ప్రాప్తలేదు కొంపలో భాస్కర్ భార్యను నిరసనగా చూస్తూ లోపలకు ముందు గదిలోకి వెళ్ళిపోయాడు

నీలిమ మనసు చివుక్కుమంది ఆరోజు ఆ భార్యాభర్తలు పిల్లలతోపాటుగా పచ్చడి భోజనాలు చేసారు

భాస్కర్ చాలా చిన్న ఉద్యోగి అతనికొచ్చే జీతం భార్యా ఇద్దరు పిల్లలతో అతి పొదుపుగా వాడుకుంటున్నారు వాళ్ళు ఉండేది రెండుగదుల పూరిల్లు వంటగది తలుపు గెడ వూడిపోయింది దానిమూలంగా తలుపు లోపలనుండి బోల్టు వేసుకునే అవకాశం లేదు ఫస్టు తారీఖున అద్దె పుచ్చుకోవడమేకాని ఇంటి యజమానికి ఆ తలుపు గెడ వెట్టించాలంటే సాగదు ఆ ఒక్క చిన్నపనికి ఏ పనివాడురాడు

ఆ వీధిలో ఆ దొంగ కుక్క ఫలహారంచేయని ఇల్లులేదు నీలిమ వంటిల్లు దానికి మరీ పుట్టిల్లు కారణం ముందుకాళ్ళు ముట్టితో తోయగానే ఆ తలుపు వచ్చేస్తుంది

నీలిమ ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏరోజు దానికి ఏదో ఒకటి దానం చేయకతప్పదు

★ ★ ★

తులసికి ఎదురింటి స్టూడెంట్ ఖాతా పోయింది కాలేజీలో ఫీజులు కట్టకుండా పుస్తకాలు కొనక అతడు తండ్రి పంపే సొమ్మంతా తులసికి ధార పోస్తున్నాడు దాంతో అతడి తండ్రి వచ్చి కొడుకు వ్యవహారం అంతా గ్రహించి కొడుకును హాస్టల్‌లో పెట్టి చక్కాపోయాడు తులసి కొత్త గాలం తయారుచేసుకుంటోంది

తులసి పేరు తులసికాని గంజాయి మొక్కలాంటిది పేరులో వున్న పవిత్రత బ్రతుకులో లేదు ఎవరికి పుట్టిందో ఎలా పెరిగిందో ఆమెకే తెలియదు శీలం కాపాడుకోవల్సిన వయసు వచ్చేసరికి దాని విలువ ఏమీలేకుండాపోయింది అదే బ్రతుకుతెరువు అయింది ఆమె వుంటున్న వీధి మురికివాడ పేరులోకి వస్తుంది కాబట్టి జనం ఆమెను అక్కడ నుండి తరిమికొట్టలేదు అయినా ఆ వీధిలోని అధంగులంతా తమ భర్తలు తులసిని చూస్తే అప్పడాల కర్రతో బుర్రలమీద రామకీర్తన పాడిస్తారు అవకాశం వున్నవాళ్ళు మాత్రమే తులసితో గడపొచ్చు ప్రస్తుతం వారే తులసి కొమ్ముకాస్తున్నారు

నాన్నా! అదెవత్తో తులసట మీ అల్లుడు దాన్నిపెట్టుకుని కులుకుతున్నాడు కన్నీరు కారుస్తూ తండ్రి రాజారావుతో చెప్పింది పరిమళ

రాజారావు పెద్ద సారా కాంట్రాక్టర్ ఒక్కగానొక్క కూతురు పరిమళను తన అంతస్తును ఐశ్వర్యాన్ని చూసి ఇల్లరికం వచ్చిన మోహన్‌రావు చేతిలో పెట్టి చివరకు ఆ అల్లుడిని గుండెలమీద కుంపటిలా పెట్టుకున్నాడు

మోహన్‌రావు మామగారి వ్యాపార సూత్రం ఐన సారాను దివ్యంగా సేవిస్తూ ఆయన జేబులో సారా అమ్మగా వచ్చే కాసులతో కాంతలను పోషిస్తూ కులాసాగా కాలక్షేపం చేయసాగాడు ఇప్పుడు తులసి వలలో చిక్కాడు

వింటున్న రాజారావు పళ్ళు నూరాడు ఈసారెలాగైనా అల్లుడికి బుద్ధిచెప్పి దారికి తేవాలనుకున్నాడు

★ ★ ★

మోహన్‌రావుకు మామగారిమీద పీకలదాకా కోపంవచ్చింది సారా+సొమ్ము అందనివ్వకుండా చేస్తున్నందుకు డబ్బులేనిదే తులసి గెటవుట్ అంది కుక్కలా పెళ్ళాం దగ్గర జేరక తప్పలేదు

అలారాదారికి అంటూ ఈసారి [illegible]న్ని హద్దులో వుంచారుతండ్రీ కూతురు

★ ★ ★

ఢమఢమ పాత్రల చప్పుడుకు మంచినిద్రలో వున్న నలిమ భాస్కర్ ఉలిక్కిపడి లేచారు

దొంగలంటే నీలిమ వణికిపోతోంది

భాస్కర్ చిరాగ్గా చూసాడు నీ మొహాం మన వంటగదిలో ఏముందని దొంగలు వస్తారు? ఎప్పుడూ నీ మిత్రుడే అయివుంటాడు ఉండు అంటూ లేచి మెల్లగా వంటగదిలోకి వచ్చాడు నీలిమ భర్త వెనగ్గా వచ్చింది ఉదయానికని నీలిమ రుబ్బి ఉంచిన ఇడ్లీపిండి నేలంతా వలికిపోయి పాత్రలనిండా అంటుకుపోయి ఈ దంపతులను చూసి పరిహసిస్తున్నట్టు తెల్లగా మెరుస్తోంది వీరి రాక గమనించిన శునకరాజం అప్పటికే అదృశ్యం అయింది

ఖర్మ! అంటూ నలిమ నుదుటిమీద కొట్టుకుంటూ తలుపువేపు చూసింది తలుపుకు అడ్డుగా లోపలపెట్టిన ముక్కాలిపీట తిరగబడి మూడు కాళ్ళు కనిపిస్తున్నాయి తలుపు ఓరగా తెరచివుంది

భాస్కర్‌కు పిచ్చి కోపం వచ్చింది ఈసారి ఆ కుక్కను చంపడమో లేకపోతే ఈ కొంప మార్చడమో ఏదో ఒకటి జరగాల్సిందే పగబట్టిన పాపన్నలా శపథం చేసాడు

నీలిమ మాత్రం దేవుడా! అంటూ బకెట్‌తో నీళ్ళు తెచ్చి అదంతా శుభ్రం చేయసాగింది

★ ★ ★

మీకిది న్యాయంకాదు నీరజ భర్తను అసహ్యంగా చూస్తూ అంది

సుందర్ సుందరంగా నవ్వుతూ తన సరసనే

నుంచున్న అందాల బొమలా తన కంటికి కనిపిస్తున్న తులసిని గదిలోకి తీసుకువెళ్ళబోయాడు

ఆగు నీకు సిగ్గులేదూ? ఇలా ఎందరి కొంపలు కూలుస్తావు? నీరజ తులసిని తీవ్రంగా చూస్తూ అంది

తులసి నిర్లక్ష్యంగా నవ్వింది నేను కావాలనేం నీ ఇంటికి రాలేదు హొటల్‌కు సరిపోను డబ్బులేక ఆయనే నన్నిక్కడకు తెచ్చాడు నవ్వుతూ అంది



నీరజా! ఏమిటీ గొడవ? , నన్ను ఇంట్లో ఉండమంటావా? బైటకు పొమ్మంటావా? సీరియస్‌గా చూసాడు సుందర్

మిమ్మల్ని ఎన్నిచేసినా నేను బైటకు పొమ్మనను కారణం ఏమిటో తెలుసా? మీమీద నకున్న ప్రేమ కాదు సంఘంలో నా బిడలు విలువగా బ్రతకటానికి తండ్రి కావాలి కాబట్టి వస్తున్న దుఖం ... కుంటూ వంటగదిలోకి పరిగెత్తింది నీర

తులసి విలాసంగా సుందర్‌ని మురిపిస్తూ అతని పడకగదిలోకి నడిచింది

★ ★ ★

బ్రదర్! మన పార్టీకి ఊరిబైట బంగ్లా విస్కీ బ్రాందీ అన్నీ రెడీ! ఒక పిల్ల దొరకాలి ఇక జగ్గు జీవన్‌తో అన్నాడు

జగ్గు జీవన్ మదన్ ప్రదీప్ దనవంతుల ముద్దుబిడ్డలు

ఆరోజు జీవన్ బర్త్‌డే అందుకే రాత్రి ఆ సందర్భంగా పార్టీ ఏర్పాటుచేసుకుంటున్నారు


ఒరేయ్! ఎలా నలుగురం వుండి ఒక్క పిల్లనైనా పట్టకపోతే ఏం పార్టీ? జీవన్ ఆలోచనలో పడ్డాడు

ఫ్రెండ్స్! తులసి అని ఒకదాని గురించి విన్నాను దానికి సొమ్ముకూడా ఇవ్వకుండా టోకరా కొట్టొచ్చు మదన్ అన్నాడు అందరి కళ్ళలో శాడిజమే వింతగా మెరిసింది

ఓ కే అందరూ చేతులు కలుపుకున్నారు

★ ★ ★

ఎద్ద బేరం తగిలినందుకు తులసికి చాలా సంతోషంగా వుంది డబ్బున్న యువకులు కాబట్టి



# రామనామమే మధురం

అన్నిటికంటె ఎది మదురమైనది అంటే రామనామం అంటారు రామబక్తులు అతి సరళంగా పలకగలిగిన నామం ఈయనది శ్రీ త్యాగరాజు రామదాసు పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు కేవలం శ్రీరాముడిమీదే లెక్కలేనన్ని కీర్తనలు రచించారు మిగతా వాగ్గేయకారులు కూడా రాముని బహువిదాలుగా పొగిడారు

శ్రీ త్యాగయ్య సీతమ్మ మాయమ్మ రామా ఇకనన్ను శ్రీరామజయరామ మొదలైన కీర్తనలను ఉత్సవ సాంప్రదాయ కీర్తనలుగా రచించారు రామదాసు గారైతే శ్రీరామునిపై బక్తితో ఒళ్ళు తెలియక కారాగారవాసం అనుభవించారు సత్యవాక్య పరిపాలకుడిగా ప్రజాశ్రేయస్సు పరమార్థంగా బావించేవాడిగా శ్రీరాముడు వినుతికెక్కాడు వ్యక్తిగతంగా కూడా ఎత్యవాక్య పరిపాలకుడిగా ఏకపత్నీవ్రతుడుగా వాసిగాంచాడు

సీతారాముల విగ్రహాలే తనకు నిది అనే నిధి చాల సుఖమా రాముని సన్నిది చాల సుఖమా అని కల్యాణి రాగంలో త్యాగయ్య ఆలపించారు అతడంత ప్రాణప్రదంగా బావించే సీతారాముల విగ్రహాలు కూడా నీటిపాలయ్యాయి అవి దొరికితే ఆనందంతో కనుగొంటినీ అని బిలహరి రాగంలో పాడారు ఇంక అబేరి రాగంలో 'నగుమోము' కీర్తన ఈనాటికీ కచేరీలలో ప్రత్యేకంగా శ్రోతలచే కోర బడుతోంది హంసనాదంలోని బంటురీతి కొలు వీయవయ్య రామా అనే కీర్తన పాడినవారు ఏకాగ్రతతో పాడితే రామునికేగాక సంగీతానికీ బంటులవుతారు వందనము రఘునందనా సేతుబందనా అన్న మోహన రాగ కీర్తన పాడితే ఆ రాగంలోని కంపితగమకాలతోపాటు మన శరీరం కూడా రామునిపట్ల పవిత్ర బావనతో కంపిస్తుంది

ఇంక రామదాసుగారి ఒక్కొక్క కీర్తన ఒక్కొక్క మీగడ తరక అని చెప్పడంలో అతిశయోక్తి లేదు సరళమైన సులబమైన శైలితో కూడిన వ్యావహారిక బాష ఈయన కీర్తనలలో కానవస్తుంది పాడే పాటను ఎప్పుడూ సాహిత్యం అదిగమించకూడదు ఎందుకంటే స్వేచ్ఛగా పాడేవారి గళం ప్రదానం అందరూ సాహిత్యంలో పండినవారే వుండరు అందుకే విశేషమైన సంగీత పరిజ్ఞానం సాహిత్య పరిజ్ఞానం లేకపోయినా బక్తిబావం వుంటే చాలు రామదాసుగారి కీర్తనలు పాడటానికి ఇంక సంగీతం బాగా వచ్చినవారికి ఈయన కీర్తనలు పాడితే యిట్టే ప్రత్యక్షమయే రాగస్వరూపం చూసి ఆనందం అంచులుదాటుతుంది ఇక్ష్వాకుల తిలక పలుకే బంగారమాయె ఏతీరుగ నను అనే కీర్తనలు విన్నవారికే ఈ సంగతి అర్థమవుతుంది

ఇంక పాడటం వ్రాయడమేకాదు జనరంజకం అవడం ప్రదానమనేవారికి చక్కని ఉదాహరణ పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు కీర్తనలు శ్రీ చిట్టి బాబుగారి శ్రీ వెంకటస్వామి నాయుడిగారి వీణ వయొలిన్‌ల ద్వారా బహు సంగీతశ్రోతలకు కదన కుతూహలంలోని 'రఘువంశ సుదాంబుధి చంద్ర తెలుసు ఇంకా సంధుమందారి కుంతలవరాళి ముఖ్యంగా బేగడ రాగంలో ఈయన కీర్తనలు చేశారు ఈయన కాలంనాటికే ఆంగ్లేయుల సంగీతం మనదేశంలో వ్యాపించింది అందుకే ఈయన కీర్తనలలో మెలోడీ కంటే హార్మొనీ సంగీత మెక్కువ అతి కఠిన గాత్రం ఈయనదంటారు విశేషమైన సాదనతో క్రియకు నూట ఎనిమిది అక్షరాలు తాళంలో ప్రదర్శించారట మీగడతో సమానమైన బేగడరాగం ఈయన సాదన చేసి న్యాయంచేశారుట అందుకే బేగడ సుబ్రహ్మణ్యఅయ్యరు అని వీరిని అనేవారుట

పండితపామరులుకూడా హృదయగతంగా సమానులే! సర్వుల హృదయాలలోనూ నివాస ముండే శ్రీరాముడు ఆర్తత్రాణపరాయణుడూ అనాదరక్షకుడేగాక సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారం అందుకే ఇన్ని యుగాలు మారినా ఏటేటా శ్రీరామనవమి సంబరంగా జరుగుతోంది

–కె నాగేశ్వరి

# కుక్క బతుకు

చాలా ముట్టజెప్తారనీ దానితో ఒక స్వంత యిల్లు ఏర్పరచుకోవచ్చునీ వారి అండతో పైకి రావచ్చునీ బాగా ఆశపెట్టుకుంది

ఆ నలుగురు యువకులను ఎలా మచ్చిక చేసుకోవాలో అవసరాలు ఎలా గడుపుకోవాలో రకరకాలుగా కలలుకంది ఆ రాత్రి ఊరిబైట బంగ్లాలో పెట్టుకున్న పార్టీకి ఆలోచించకుండా ఒప్పేసుకుంది

★ ★ ★

అటు యిటు చూసింది! దొంగకుక్క దొడ్లో నీలిమ కనబడలేదు ఆమె బాత్‌రూంలో స్నానం చేస్తోంది

ఆరోజు భర్త పుట్టినరోజు అని గారెలు చేసింది నీలిమ దొంగకుక్క సంగతి తెలిసి ఆ గిన్నెలన్నీ ముందు గదిలో పెట్టి ఆమె స్నానానికి వెళ్ళింది

కుక్కకి గారెల వాసన తగులుతోంది కానీ గిన్నెలు కనబడలేదు మెల్లగా వంటగది తలుపు తోసింది ముందు గదిలోనుండి కమ్మని వాసన దాని ముక్కుకు సోకింది ఎల్లిలా అడుగులో అడుగు వేస్తూ ముందుగదిలోకి వచ్చింది

బాస్కర్ మంచంమీద పడుకొని పుస్తకం చదువుతున్నాడు కుక్క అది గమనించింది మెల్లగా గారెలగిన్నె వద్ద జేరింది గిన్నెపై మూత కిందపడేసి ఆత్రంగా గారెల గిన్నెలో తలదూర్చింది

గిన్నెపై మూత కిందపడిన శబ్దానికి బాస్కర్ తల తిప్పాడు గారెల గిన్నెమీద ఎగబడి తింటున్న దొంగ కుక్కను చూడగానే ఆగ్రహం మిన్నుముట్టింది అతనిలో విచక్షణా జ్ఞానం నశించింది ఎక్స్‌ప్రెస్‌లా లేచి తలుపుమూసేసాడు

కుక్క కుయ్యిమంటూ పారిపోవాలని చూసింది దారి దొరకలేదు బాస్కర్ పడకకుర్చీ కర్ర లాగాడు పట్టరానికోపంతో దాని నెత్తిన ఒకేఒక దెబ్బ బలంగా కక్షతో కొట్టాడు

ఆ దెబ్బ కుక్క ఆయువుపట్టుమీద తగిలింది ఆ ప్రాణి బయంకరంగా ఆర్తనాదం చేస్తూ కిందపడి గిలాగిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలింది

అప్పటికి చలనం వచ్చింది బాస్కర్‌లో నీలిమ వంటగదిలో నుండి దబదబా తలుపులు బాదుతోంది మెల్లగా వచ్చి తలుపు తీసాడు చెల్లాచెదరైన గారెలు ఆ గిన్నెల ముందు చచ్చిపడున్న కుక్క కర్ర పట్టుకుని ఉగ్రంగా ఊగుతున్న భర్త ఇదంతా చూస్తూ నిశ్చేష్టురాలై చలనరహితంగా నిలబడిపోయింది ఆ యింటి యిల్లాలు నీలిమ

★ ★ ★

అప్పటికే తులసి గడగడా వణికిపోతోంది ఆమెకు ఆ నలుగురిలోని శాడిజమే తెలిసిపోయింది వాళ్ళ ఆనందం బరించగలదు కానీ, ఆ ఆనందంలోని హింస బరించలేకపోతోంది తప్పించుకోవాలని పెనుగులాడినా అవకాశం దొరకటం లేదు

చివరిగా వారి రాక్షసత్వంలోని హింసకు తట్టుకోలేకపోయింది పెద్దగా ఆర్తనాదం చేసింది ఆమె ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి □